క్లుప్తంగా

అవార్డులు బాధ్యత పెంచుతాయి



ఎస్సై, హెడ్‌కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న మిత్ర బృందం

మార్కాపురం: రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్ చేతు లమీదుగా ప్రశంస పత్రాలు అందుకున్న ట్రాఫిక్ ఎస్సై అహరోన్, హెడ్‌కానిస్టేబుల్ దం డూరి నాగరాజును గురువారం ఆర్‌టీఐ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కె.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సం దర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ.. అవా ర్డులు బాధ్యతను పెంచుతాయని, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు దోహదపడతా యన్నారు. విధి నిర్వహణలో ప్రజల మన్న నలు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో ఇబ్రహీం, శివ, సర్దార్, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

మార్కాపురం టౌన్: మార్కాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అమరజీవి పొట్టి శ్రీరా ములు సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకృష్ణ తెలిపారు. కౌన్సిల్ సభ్యులు, అధికారులు హాజరుకావాలని గురువారం ఓ ప్రకటనలో సూచించారు.

వైద్య సేవ ట్రస్టు జేఈఓగా మార్కాపురం వాసి



డాక్టర్ సీఎస్ఆర్ మూర్తి

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణానికి చెందిన వాణిజ్య పన్ను లశాఖ అధికారి డాక్టర్ సీఎ స్ఆర్ మూర్తి గురువారం ఎన్‌టీఆర్ వైద్యసేవ ట్రస్టు జాయింట్ ఎగ్జిక్యూటివ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. ఈయన గతంలో జ్యుడీషియల్ ప్రివ్యూ జడ్జికి కార్యదర్శిగా పనిచే శారు. తాడేపల్లిలో బాధ్యతలు స్వీకరించిన ఆయనను పలువురు అధికారులు, మార్కాపు రానికి చెందిన ప్రముఖులు అభినందించారు.

మామిడిలో తామర పురుగును నివారించాలి



మామిడి తోటను పరిశీలిస్తున్న హెచ్‌ఓ విష్ణుప్రియ

గిద్దలూరు రూరల్: మామిడి పూతలో తామర పురుగును నివారిస్తే దిగుబడిపై ప్రభావం పడ కుండా ఉంటుందని ఉద్యానవన శాఖాధికారి విష్ణుప్రియ పేర్కొన్నారు. గురువారం ఆమె మండల పరిధిలో పలు గ్రామాల్లో సాగు చేసిన మామిడి తోటలను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. పూతలో తామర పురుగును గుర్తిస్తే ఇమిడాక్లోప్రిడ్ 2 మి.లీ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని చెప్పారు. సూక్ష్మ పోషకాల లోపం ఎక్కువగా ఉన్నప్పుడు ఫార్ములా మందును లీటరు నీటికి 5–10 గ్రాములు కలిపి పిచికారీ చేయాలన్నారు. పూత, పిందె దశలో నీటి ఎద్దడి లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకో వాలని స్పష్టం చేశారు.

క్షేత్రస్థాయిలో పశువైద్య సేవలు



గొట్లగట్టులో పశుపోషకులకు మందులు అందజేస్తున్న పశువైద్యాధికారి

కొనకనమిట్ల: రైతు సేవా కేంద్రాల్లో పశువైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుం టున్నామని గొట్లగట్టు, కొనకనమిట్ల పశువై ద్యాధికారులు వి.రాజ్యలక్ష్మి, అమూల్య పేర్కొ న్నారు. గురువారం మండలంలోని గొట్లగట్టు, వద్దిమడుగు గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. పశువుల పెంపకంలో జాగ్రత్తలు, వ్యాధుల నివారణకు తీసుకో వాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఆదాయం తెచ్చిపెట్టే మూగజీవాల ఆరోగ్యంపై పశుపోషకులు శ్రద్ధ వహించాలని సూచిం చారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పం చ్‌లు పి.సుభదేవ్, పిన్నిక పిచ్చయ్య, లైవ్‌స్టాక్ అసిస్టెం వరలక్ష్మి, పూర్ణచంద్ర, సహాయకులు మేఘావత్ శివాజీ నాయక్, బరిగె శ్రీనివా సులు, వెంకటేశ్వరరెడ్డి, నాగార్జునరెడ్డి, పశు పోషకులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు
కఠిన పరీక్ష!



మార్కాపురంలో పదో తరగతి విద్యార్థులు(ఫైల్)

- ఎస్‌సీఈఆర్‌టీ మెటీరియల్ అందకపోవడంతో ఆందోళన
- డీసీఈబీకి మోడల్ పేపర్లు పంపినా ముద్రణలో జాప్యం
- మార్కాపురం డివిజన్‌లో 15640 మంది విద్యార్థుల ఎదురుచూపులు

మార్కాపురం:

పదో తరగతి విద్యార్థుల భవిష్యత్‌తో అధికా రులు చెలగాటం ఆడుతున్నారన్న విమర్శలు వినిపి స్తున్నాయి. అన్ని యాజమాన్యాల పరిధిలోని టెన్త్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ మొదలుకుని విద్యాశాఖ ఉన్నతాధికారులు పదేపదే చెబుతున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సమీక్ష సమావేశాల్లో ఉన్నతాధికారులు సెలవిస్తున్నారు. కానీ అందుకు తగిన చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు తాత్సారం చేస్తుండ టంతో విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు ఆం దోళన చెందుతున్నారు. ఈ ఏడాది మార్చి 17వ తేదీ నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఎస్‌సీఈఆర్‌టీ(స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) నుంచి పదో తరగతి విద్యార్థులకు మోడల్ పేప ర్లను తయారుచేసింది. వీటిని డీసీఈబీ(డిస్ట్రిక్ట్ కామన్ ఎంట్రన్స్ బోర్డు)కు పంపారు. వారు ఆ పుస్తకాలను ప్రింట్ చేసి పదో తరగతి విద్యార్థులు ఉన్న అన్ని పాఠశాలలకు పంపాలి. అయితే పరీక్షల సమయం దగ్గరపడుతున్నా డివిజన్‌లోని పాఠశాల లకు అవి చేరకపోవడంతో ఉపాధ్యాయులు వివిధ ఉపాధ్యాయ సంఘాలు, ప్రైవేట్ సంస్థలు తయారు చేసిన స్టడీ మెటీరియల్‌పై ఆధారపడాల్సి వస్తోంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యా నిపుణులు తయారుచే సిన మెటీరియల్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుంద ని, దానిని ప్రామాణికంగా చేసుకుని విద్యార్థులను సన్నద్ధం చేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పలువురు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులో మెటీరియల్‌ను ముద్రించి పాఠశాలలకు పంపేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయ కులు కోరుతున్నారు. ఈ విషయమై మార్కాపురం డివిజన్ విద్యాశాఖాధికారిని సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు.

మార్కాపురం డివిజన్‌లో పదో తరగతి విద్యార్థుల వివరాలు

మండలం	విద్యార్థుల సంఖ్య
గిద్దలూరు	1,310
బేస్తవారపేట	510
కంభం	1,240
అర్ధవీడు	440
కొమరోలు	500
రాచర్ల	440
కొనకనమిట్ల	640
మార్కాపురం	2,220
తర్లుపాడు	360
పొదిలి	950
కనిగిరి	1,500
సీయస్ పురం	370
హెచ్‌ఎంపాడు	300
వెలిగండ్ల	420
పామూరు	760
పీసీపల్లి	250
యర్రగొండపాలెం	950
పుల్లలచెరువు	410
త్రిపురాంతకం	810
పెద్దారవీడు	630
దోర్నాల	600
మొత్తం	15,640

మార్కాపురంలో మిర్చి యార్డు ఏర్పాటు చేయండి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న గాలి వెంకటరామిరెడ్డి

మార్కాపురం: పశ్చిమ ప్రకాశంలో మిర్చి రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుంటూరు మార్కెట్ యార్డుకు వెళ్లి అమ్ముకోలేకపోతున్నారని, ఇందు కోసం మార్కాపురంలో మిర్చియార్డును ఏర్పాటు చేసి రైతుల నుంచి మిర్చిని కొనుగోలు చేయాలని కలెక్టర్ తమీమ్ అన్సారియాను రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి కోరారు. గురువారం మార్కాపురం పర్యటనకు వచ్చిన కలె క్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లా డుతూ.. గతంలో క్వింటా మిర్చి ధర రూ.18 వేలు ఉందని, ఇప్పుడు రూ.12 వేలకు కూడా కొనుగోలు చేయడం లేదన్నారు. గుంటూరుకు వెళ్లి మిర్చి అమ్ముకోవాలంటే రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో మార్కాపురంలో మిర్చి యార్డు ఏర్పాటు చేస్తే అందరికీ ఉపయుక్తంగా ఉంటుందన్నారు. రాయవరం మెడికల్ కాలేజీ సమీపంలో పలువురు పేదలు ఇళ్లు కట్టుకుం టున్నారని, వారికి పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మార్కాపురం మున్సిపాలిటీలో షాడో కమిషనరుగా వ్యవహరిస్తున్న టీడీపీ నేత మున్సి పల్ సిబ్బందిని, ప్రజలను ఇబ్బంది పెడుతున్నా డని, వెంటనే అతనిని అరెస్టు చేయాలని కలెక్టర్‌కు విన్నవించారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు కృషి



మాట్లాడుతున్న కృష్ణచైతన్య, అభిషేక్

మార్కాపురం టౌన్: విద్యార్థుల ఉజ్వల భవిష్య త్‌కు తమవంతు సహకారం అందిస్తామని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య పేర్కొన్నారు. గురువారం కళాశాలలో ప్రముఖ సైకాలజిస్టు, మెమరీ ట్రైనర్ అభిషేక్ సింగంశెట్టి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాసం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, ప్లేస్‌మెంట్లలో పాటించాల్సిన అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నా మన్నారు. ట్రైనర్ అభిషేక్ మాట్లాడుతూ.. సమయ నిర్వహణ, భయాన్ని జయించడం, మెమరీ పవర్‌ను మెరుగు పరుచుకోవడం, పరీక్ష లపై అవగాహన తదితర అంశాలపై అభిషేక్ పలు సూచనలు చేశారు. రివిజన్ చేయడం చాలా ముఖ్యమని, ప్రాధాన్యత ప్రకారం సబ్జెక్టులను చదివి పట్టు సాధించాలని చెప్పారు. సాంకేతిక నైపుణ్యాలపై మరింత దృష్టి సారించాలన్నారు. మైండ్ మ్యాపింగ్, అసోషియేషన్ టెక్నిక్స్ గురించి వివరించారు.

స్పోర్ట్స్ మీట్‌లో జార్జి విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాజబాబు

మార్కాపురం: మార్కాపురం పట్టణంలో బుధ వారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వ హించిన స్పోర్ట్స్ మీట్‌లో జార్జి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వారిని కళాశాల సాంకేతిక సలహాదారు డాక్టర్ ఆదిమూ లపు సురేష్ గురువారం అభినందించారు. కళా శాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు మాట్లాడుతూ వాలీబాల్ పోటీల్లో ద్వితీయ బహుమతి, కబడ్డీ పోటీల్లో విజేతగా నిల వడం అభినందనీయమన్నారు. కెప్టెన్ సంతోష్, సూర్యతోపాటు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జయరావ్, విక్రమ్‌ను అభినందించారు.

జాతిపితకు ఘన నివాళి



గిద్దలూరులో రక్తదానం చేస్తున్న యువకులు



తర్లుపాడు : గాంధీ పార్కులో మహాత్ముడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య నాయకులు

తర్లుపాడు: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని తర్లు పాడు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక గాంధీ పార్కులో మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్లుపాడు జెడ్పీ పాఠ శాలలో హెచ్‌ఎం సుధాకర్ ఆధ్వర్యంలో, లక్ష్మక్కపల్లి ఎంపీపీఎస్‌లో హెచ్‌ఎం జగన్‌బాబు ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీ చేసిన పోరాటాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సం దర్భంగా తమ పాఠశాలల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. లింగారెడ్డికాలనీ ఎంపీపీ పాఠశాల హెచ్‌ఎం మౌలాలి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించి, గాంధీ గురించి విద్యార్థులకు వివరించారు. భారత అంతరిక్ష పరి శోధన సంస్థ ఇస్రో నిర్వహించిన 100వ ప్రయోగం విజయవంతం అయిన సందర్భంగా 'జయహో ఇస్రో' అంటూ విద్యార్థులు జేజేలు పలికారు.

గిద్దలూరులో రక్తదాన శిబిరం

గిద్దలూరు రూరల్: గిద్దలూరు ఆర్యవైశ్య అఫీషి యల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భం గా గురువారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాల సూపరిం టెండెంట్ డాక్టర్ ఆదాం, డాక్టర్ కిరణ్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. మొత్తం 50 మంది యువకులు రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో దారా రాములు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య ఆధ్వర్యంలో స్థానిక గ్రంథాల యంలో మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఎలుకల మందు తాగిన యువకుడు



వైద్యశాల ఎదుట ఆందోళన చేస్తున్న ఇంతియాజ్ బంధువులు

పొదిలి: మనస్థాపంతో ఓ యువకుడు ఎలుకల మం దు తాగి ఆసుపత్రిపాలయ్యాడు. ఈ సంఘటన గురువారం పొదిలి పట్టణంలోని నవాబ్‌మిట్టలో చోటుచేసుకుంది. బాధితుడు ఇంతియాజ్ కథనం ప్రకారం తన అన్న, వదినలను పోలీసులు విచారి స్తున్నారు. దీనికి కారణం నువ్వేనంటూ ఇంతియా జ్‌ను అతని సోదరుడు దుర్భాషలాడాడు. దీంతో ఇంతియాజ్ ఎలుకల మందు తాగాడు. అతనిని హుటాహుటిన బంధువులు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యశాలకు చేరిన బంధువులు ఇంతి యాజ్‌కు న్యాయం చేయాలని ఆందోళనకు దిగారు.


రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



గాయపడిన నాగేశ్వరరావు

కొమరోలు: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి గాయప డిన సంఘటన శింగరపల్లె క్రాస్ రోడ్డు వద్ద గురువారం చోటుచేసుకుంది. మండలంలోని చిం తలపల్లె గ్రామానికి చెందిన పిట్టల నాగేశ్వరరావు కొమరోలులో వ్యక్తిగత పని ముగించుకుని స్వగ్రా మానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమం లో శింగరపల్లె క్రాస్ రోడ్డు వద్ద వెనుకవైపు నుంచి మరో ద్విచక్ర వాహనం వేగంగా వచ్చి ఢీకొనడంతో నాగేశ్వరరావు కిందపడిపోయాడు. క్షతగాత్రుడిని స్థానిక వైద్యశాలకు తరలించారు.

ఇంటర్వ్యూకు వెళ్లకుండా
అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి



లక్ష్మీదేవికి వచ్చిన కాల్ లెటర్

పెద్దదోర్నాల: తనను ఇంటర్వ్యూకు వెళ్లకుండా అడ్డుకున్న అంగన్‌వాడీ ఉద్యోగిపై చర్యలు తీసుకో వాలని మండలానికి చెందిన గిరిజన మహిళ మాత్రా లక్ష్మీదేవి పేర్కొన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎస్టీ రిజర్వు అయిన కోడ్ నెం 809209 అంగన్‌వాడీ సెంటర్‌కు సంబంధించి కార్యకర్త పోస్టుకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. దీనికి సంబం ధించి కాల్ లెటర్ సైతం వచ్చినట్లు తెలిపారు. 27వ తేదీ రాత్రి 9.37 గంటలకు 96034 97977 నంబర్ నుంచి విజయ అనే ఉద్యోగి ఫోన్ చేసి 28వ తేదీన మీకు ఇంటర్వ్యూ లేదని, మీకు మళ్లీ ఫోన్ చేసి ఇం టర్వ్యూ ఎప్పుడనేది తెలియజేస్తామంటూ తనను ఇంటర్వ్యూకు వెళ్లకుండా అడ్డుకున్నారని లక్ష్మీదేవి ఆరోపిస్తోంది. 28వ తేదీన ఇంటర్వ్యూలు జరిగా యని, తనను తప్పుదోవ పట్టించిన సదరు ఉద్యో గిపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేసి నట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై లక్ష్మీదేవికి ఫోన్ చేసిన ఉద్యోగి వివరణ తీసుకోవాలని ప్రయత్నిం చినా ఆమె స్పందించలేదు.

యంత్ర పరికరాల పరిశీలన



యంత్ర పరికరాలను పరిశీలిస్తున్న జేడీఏ శ్రీనివాసరావు

కంభం: రైతులు వినియోగించుకునే సబ్సిడీ యంత్ర పరికరాలను జిల్లా వ్యవ సాయాధికారి ఎస్.శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. కంభం–2, 4, కందులాపురం–1, 2 రైతు సేవా కేంద్రాల పరిధిలో కమ్యూనిటీ హైరింగ్ సెం టర్ గ్రూపులకు గత ప్రభుత్వంలో మంజూరు చేసిన ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ యంత్ర పరికరాలను పరిశీలించి, రైతులకు సూచనలిచ్చారు. పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంకులకు చెల్లించాల్సిన రుణాన్ని క్రమం తప్పకుండా చెల్లించాలని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసా యాధికారి స్వరూప, వ్యవసాయ విస్తరణాధికారి శివరంగ ప్రసాద్, గ్రామ వ్యవసాయ సహాయకులు చెన్నారెడ్డి, అస్మత్, రబ్బాని, ఉమర్, రమేష్, రైతులు పాల్గొన్నారు.

కూలి అడిగినందుకు దాడి



వైద్యశాలలో చికిత్సపొందుతున్న పిచ్చయ్య

బేస్తవారిపేట: తనకు ఇవ్వాల్సిన కూలి డబ్బు అడిగిన వ్యక్తిపై మరో వ్యక్తి దాడి చేసి గాయపరిచిన సంఘటన బేస్తవారిపేట మండలంలోని శింగరపల్లె సమీపంలో గురువారం వెలుగుచూసింది. గలిజేరుగుళ్ల గ్రామానికి చెందిన తువ్వ రవి అనే వ్యక్తి వద్దకు తోటకూర పిచ్చయ్య బేల్దారి పనులకు వెళ్తుం టాడు. రవి బుధవారం కొమరోలులో పని ఉందని పిచ్చయ్యను మోటార్ సైకిల్‌పై ఎక్కించుకుని తీసుకెళ్లాడు. సాయంత్రం సమయంలో రవి, పిచ్చయ్య మరో ఇద్దరు శింగరపల్లె సమీపంలో మద్యం సేవిస్తున్నారు. కూలి డబ్బుల విషయంలో ఇరువురి మధ్య వివాదం జరిగింది. మద్యం తాగు తున్న ముగ్గురు కలిసి పిచ్చయ్యను కొట్టి గలిజేరుగుళ్లలోని చర్చి వద్ద అర్ధ రాత్రి వేళ పడేశారు. గురువారం ఉదయం పిచ్చయ్యను గుర్తించిన స్థానికులు కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు దర్యాప్తు చేపట్టారు.